www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 11 జనవరి 2025

5

చిత్తూరు

నగర పాలక సంస్థ స్పందన

సిసి రోడ్డు ఏర్పాటు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: సరిగ్గా 20 రోజుల క్రితం 'నగర పాలక సంస్థలో అన్ని సమస్యలే.. పన్నులు కడుతున్నా సౌకర్యాలేవి?' అంటూ చిత్తూరు నగర పాలక సంస్థలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజి, సీసీ రోడ్లుకు నోచుకొని వీధులపై ప్రజాశక్తిలో కథనం ప్రచురితమైంది. ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తున్న నగర పాలక సంస్థ బీవి రెడ్డి కాలనీలో కూడా సీసీ రోడ్లు నిర్మించలేదంటూ ఫొటోతో సహా ప్రచురితమైంది. నగర పాలక సంస్థ కౌన్సిల్ ఆమోదం మేరకు వారం రోజుల క్రితం సీసీరోడ్డును ఏర్పాటు చేశారు. సీసీ రోడ్డు నిర్మాణంతో ఆ ప్రాంత వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పింఛన్లలో భారీ కోత?

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: వివిధ రకాల సామాజిక పింఛన్ల లబ్ధిదారుల్లో అనర్హులున్నారంటూ సర్వే పేరిట కోతలకు కూటమి ప్రభుత్వం పావులు కదుపుతోంది. ఈ మేరకు పైలెట్ ప్రాజెక్టుగా చిత్తూరు రూరల్ మండలం ముత్తూకూరు గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక ప్రతిభావంతుల పింఛన్ల సర్వేలో 17 మంది లబ్ధిదారులను సర్వే చేయగా ముగ్గురు పూర్తిగా అనర్హులుగా సర్వే బృందం తేల్చింది. గత ప్రభుత్వం మంజురు చేసిన సామాజిక పింఛన్లలో నాటి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించిన వారిలో అనర్హులకు పింఛన్ మంజురు చేసినట్లుగా ప్రభుత్వం భావిస్తోంది. మొదటి దశలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రత్యేక ప్రతిభావంతుల పింఛన్ లబ్ధి దారులు అర్హులా? అనర్హులా? అని తేల్చేందుకు డాక్టర్ల బృందంతో సర్వే చేపట్టింది. పది వైద్య బృందాలు తొమ్మిది రోజుల పాటు తొలి దశ సర్వేకి ఉపక్రమించాయి. జిల్లాలో పది వేల రూపాయలు పింఛన్ పొందుతున్న లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి ఆర్థిక స్థితిగతులతో పాటు వికలత్వ శాతాన్ని పరిశీలిస్తున్నారు. ఈ మేరకు సర్వే వివరా లను రాష్ట్ర ప్రభుత్వం రూపొందిన యాప్‌లో నమోదు చేస్తున్నారు. గ్రామ పంచాయతీని యూనిట్‌గా తీసుకొని సర్వే చేస్తున్నారు. రోజుకు 25 నుంచి 30 మంది పింఛన్ లబ్ధిదారులను సర్వే చేస్తు న్నారు. తొలి విడతలో 1,836 మందిని సర్వే చేస్తు న్నారు. వీరి తరువా త మిగిలిన వారికి ఇదే తరహా సర్వే చేయను న్నారు. ఫిబ్రవరి వరకు ఈ సర్వే కొనసాగనుంది. జిల్లాలో వివిధ కారణాలతో మంచానికే పరిమిత మైన వారు 1,015 మంది, ప్రమాద బాధితులు 921 మంది, లెప్రసీ కింద 414, వినికిడి లోపం, బుద్ధిమాద్యం, మానసిక అనారోగ్యం, దృష్టి లోపం వంటి వారు 35,277 మంది ప్రభుత్వం అందించే పింఛన్ పొందు తున్నారు. మొదటి ప్రత్యేక ప్రతిభావంతుల పింఛన్ సర్వే పూర్తి చేసి అంగవైకల్యం పరీక్షలు నిర్వహించి పింఛన్ లబ్ధిదార్లులో భారీ కోతలు విధించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. గతంలో సదరం సర్టిఫికెట్లు చెల్లవంటూ కొత్త సర్టిఫికెట్లు జారీ చేయనుంది. జిల్లాలోని వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ ఇలా అన్ని రకాల సామా జిక పింఛన్లు సర్వే చేసి భారీగా కోతలు విధించే

సమగ్ర సర్వే ప్రారంభం

దిశగా ప్రభుత్వం పావులు కదుపుతోంది. జిల్లా వ్యాప్తంగా సామాజిక పింఛన్ల సర్వేపై లబ్ధిదార్లలో గుబులు మొదలైంది. ఇప్పటి వరకు ప్రభుత్వం అంది స్తున్న పింఛన్ అనర్హులుగా తేల్చి వచ్చే పింఛన్ రాకుండా చేస్తారేమో నని భయాందోళనకు గురవుతున్నారు. పేదలు, అణగారిన వర్గాల విషయంలో ప్రభుత్వం కనికరించి ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని పింఛన్లు కొనసాగించాలని కోరుతున్నారు.

జిలాల్లో వివిధ రకాల పింఛన్లు

చిత్తూరు జిల్లాలో వివిధ రకాల సామాజిక పింఛన్లు ఎన్‌టిఆర్ భరోసా పేరిట కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. జిల్లాలో వివిధ రకాల సామాజిక పింఛన్లు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అందుతున్న పింఛన్లతో సహా 2,67,240 ఉన్నాయి. వృద్ధాప్య 1,40,703, వితంతు 59,807, చేనేత 2,437, వికలాంగ 35,277, అభయ హస్త 11,345, ఒంటరి మహిళ 5,714 , మత్స్యకారులు 243, డప్పు కళాకారులు 6,201 ఇలా వివిధ రకాల పింఛన్ దారులు వున్నారు.

కోడి పందేలు చట్టరీత్యా నేరం : కలెక్టర్

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్ : కోడి పందేలు నిర్వహించడం , పాల్గొనటం చట్టరీత్యా నేరమని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. కోడి పందేలు నిర్వహించట, పాల్గొనటం చట్టరీత్యా నేరమని రూపొందించిన పోస్టర్లను పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా సచివాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోడి పందేలు నిర్వహణ, పాల్గొనటం చట్టరీత్యా నేరమని, ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 10 - ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ 1974, సెక్షన్ 34 - జంతు హింస నివారణ చట్టం, 1960ల ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టరు ప్రభాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

'కోడి పందేలు చట్టరీత్యా నేరం' అనే పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలి

- అదనపు భారాలు ప్రభుత్వమే భరించాలి
- సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: ట్రూ అప్ ఛార్జీలు వెంటనే రద్దు చేయాలని, అదనపు భారాలు ప్రభుత్వమే భరించాలని సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ ఛైర్మన్‌కు సూచించారు. విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ నిర్వహించిన బహిరంగ ప్రజా అభిప్రాయ సేకరణ కర్నూలు నుంచి శుక్రవారం ఆన్‌లైను ద్వారా సమావేశం నిర్వహించారు. విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ ఛైర్మన్ సిపిఎం నుంచి పాల్గొనాలని ముందు సమాచారం పంపగా ఆ సమావేశంలో సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదనపు విద్యుత్ భారాలను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలను యథాతథంగా ఉంచుతున్నట్లు చూపారని అయితే ప్రతి నెలా వసూలు చేస్తున్న 40 పైసలు 2025- 26 లో రద్దు చేస్తున్నట్లు స్పష్టంగా ఎక్కడా చెప్పలేదని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో ప్రజలపై భారం ఉంటుందని స్పష్టంగా అర్థం అవుతోందన్నారు. 2025- 26 సంవత్సరానికి రెవెన్యూ గ్యాప్ రూ.5538 కోట్లు చూపించారు. ఈ మొత్తాన్ని ఛార్జీల రూపంలో వసూలు చేయాలనేది స్పష్టంగా కనిపిస్తోందని, ఈ భారం ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. టైం ఆఫ్ డే విధానాన్ని సిపిఎం వ్యతిరేకిస్తోందని తెలిపారు. రోజుకు 24 గంటలలో పీక్ అవర్స్ ఎనిమిది గంటలు, ఆఫ్ పీక్ అవర్స్ 11 గంటలు, నార్మల్ అవర్స్ ఐదు గంటలు అని చెప్పి విభజన చేసి సామాన్యులు వాడే సమయంలో కరెంటుకు అదనంగా డిస్కం వసూలు చేయడానికి ప్రతిపాదించాయన్నారు. ఈ ప్రతిపాదనను సిపిఎం వ్యతిరేకిస్తోందని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసే ప్రతిపాదనను రద్దు చేయాలని కోరారు. టైమ్ ఆఫ్ డే టారీఫ్ విధానాన్ని అమలు చేయటం, ఛార్జీలు వసూల్లో పారదర్శకత లేకపోవడం, ప్రిపైడ్ విధానాన్ని కలిగి ఉండడం, తదితర కారణాల రీత్యా స్మార్ట్ మీట్లను వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. అవినీతితో ఒప్పందాలు చేసుకోవడం, అధిక ధరకు ఒప్పందాలు చేసుకోవడం, దీర్ఘకాలిక ఒప్పందాలు చేసుకోవడం, ఒప్పందాన్ని ఉల్లంఘించి సెకీ నేటికీ విద్యుత్ సరఫరా చేయకపోవడం ఈ నాలుగు కారణాల వల్ల 7000 మెగావాట్ల సోలార్ విద్యుత్ కోసం సెకి చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని సిపిఎం డిమాండు చేస్తోందన్నారు. విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ సేకరించిన అభిప్రాయ సేకరణలో దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొన్న వాళ్లందరూ ఛార్జీలపై వ్యతిరేకంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రతి సందర్భంలోనూ రెగ్యు లేటరీ కమిషనర్ ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా ప్రభుత్వం చెప్పిందే చేస్తూ ప్రజలపై భారాలు మోపుతుండడం సరికాద న్నారు. 'అలాంటప్పుడు అభిప్రాయ సేకరణ ఎందుకు చేయాలి?' అని ప్రశ్నించారు. ప్రజలు చెప్పిన అభిప్రాయా లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజలపై భారం పడకుండా చూడాలని కోరారు.



ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు

అధికారులూ.. ఆదుకోండి..!

- అన్నదాతల ఆర్తనాదాలు
- పంటలను మింగేస్తున్న క్వారీలు

ప్రజాశక్తి- కుప్పం రూరల్ : 'మా గ్రామంలో నిర్వహిస్తున్న రాతి పరిశ్రమ వల్ల పండిస్తున్న పంటలు చేతికి అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం..వెంటనే అధికారులు స్పందించి ఆదుకోండి..!' అంటూ కుప్పం మండలం వానగుట్టపల్లి, వి మిట్టపల్లి గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ పంటలకు హాని కలిగిస్తున్న క్వారీ పరిశ్రమల నుండి రక్షణ కల్పించాలని కోరుతూ వారు చేపట్టిన నిరసన దీక్ష శుక్రవారం ఐదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వి మిట్టపల్లి పంచాయతీ పరిధిలోని ఆవులనత్తం, తిమ్మాపురం, వాన గుట్టపల్లి పంచాయతీకి చేరిన వానగుట్టపల్లి, జంపనూరు గ్రామాల మధ్యలో తమిళనాడుకు చెందిన వారు క్వారీ పరిశ్రమ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పరిశ్రమలో సమయ పాలన లేకుండా, ముందస్తు సమాచారం అందివ్వకుండా పేలుడు పదార్థాలు ఉపయో గిస్తున్నారని, దీనివల్ల గ్రామస్తులు భయభ్రాంతులకు లోనై గడుపుతు న్నామన్నారు. ముఖ్యంగా రాతి పరిశ్రమ లో నిర్వహించే పేలుడు వల్ల భూమి కంపించి రైతులకు సంబంధి చిన బోరు బావులు క్రుంగి పోతున్నాయని అందువల్ల రైతులకు లక్షల రూపాయల్లో నష్టం వాటిల్లుతోందని, ప్రజల నివాస గృహాలు సైతం పగుళ్ల ఏర్పడి ప్రజలు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక రాతి పరిశ్రమ వల్ల వెలువడే అవశేషాల కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురవు తున్నా రని తెలిపారు. ఇప్పటికే పలువురు ప్రభుత్వ అధికారులకు తమ బాధ వినతి పత్రాల ద్వారా విన్నవించు కున్నామని అయినా ఏ అధికారి పట్టించు కున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్య లపై అధికారులు స్పందించక పోవడంతో కుప్పం, తిరపత్తూరు జాతీయ రహదారికి ఆనుకుని గ్రామాల పరిధిలో ఐదు రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం పర్యటనలో భాగంగా మల్లానూరు గ్రామం మీదుగా పర్యటించిన సంగతిని గుర్తు చేసిన రైతులు టిడిపి అధికారం చేపట్టగానే గ్రామస్తులకు ఇబ్బంది కరంగా ఉన్న క్వారీని ఆపి వేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అధికారులు తమకు న్యాయం చేయని పక్షంలో తమ న్యాయ పోరాటంలో భాగంగా ముఖ్యమంత్రిని కలిసి తమ ఆవేదనను విన్నవించుకుంటామని తెలి పారు. రెండు సంవత్సరాలుగా ఈ గ్రామాల పరిధిలో నిర్వహిస్తున్న రాతి పరిశ్రమ వల్ల ప్రజలు, రైతులు తమ ఆస్తులు నష్టపోవడమే కాకుండా దేశానికి రైతు పండించిన పంట కోసం కన్నీరు కార్చే పరిస్థితి ఏర్పడిందని, ఇలాగైతే భవిష్యత్తులో ప్రజలు తినడానికి పరిశ్రమ అవశేషాలు తప్ప, ఆహార పదార్థాలు దొరికే పరిస్థితి ఉండదని పలువురు సామాజిక కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, గ్రామస్తుల ఆవేదనను అర్థం చేసుకొని, క్వారీ పరిశ్రమ విషయంలో తగు విచారణ చేపట్టి రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

ప్రజలకు అనారోగ్యాన్ని కలిగిస్తున్న క్వారీ నుండి వెలువడుతున్న దుమ్ము

ఐదు రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

రైతుల బోరు బావులు కృంగి పోవడానికి కారణమవుతున్న క్వారీ పేలుళ్లు

ఉపాధి అవకాశాల పెంపునకు కృషి: కమిషనర్

ప్రజాశక్తి చిత్తూరు-అర్బన్: ఉపాధి అవకాశాల పెంపునకు కృషి చేయనున్నట్లు నగర కమిషనర్ నరసింహ ప్రసాద్ పేర్కొన్నారు. చిత్తూరు నగర పాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పెంపు కోసం నగర పాలక సంస్థ పరిధిలోని 250 మందికి శుక్రవారం జాబ్ మేళా నిర్వహించారు. ఎలక్ట్రీషియన్, ప్లంబర్, బ్యూటీషియన్, కార్పెంటర్స్, ఏసి ఫ్రిజ్, కూలర్, టీవి మరమమ్మతు కోర్సుల కోసం జాబ్‌మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర కమిషనర్ నరసింహప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోం ట్రయాంగిల్ యాప్ ద్వారా పేద వారికి మంచి సేవలు అందించి త్వరిత గతిన సేవలు అందాలని, ఆర్డరు వచ్చిన వెంటనే వారి వద్దకు వెళ్లి సర్వీసెస్ అందించి ఆన్‌లైన్ ద్వారా పేమెంట్స్ తీసుకోవచ్చన్నారు. మేళాలో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ కాలంలో ఉచిత డ్రస్, ఐడి కార్డు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈ వెంకట్రామిరెడ్డి, సిఎంఎం వెంకటరమణ, సీఓలు, ప్రొవైడర్స్ పాల్గొన్నారు.

16న జాబ్‌మేళా

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్: ఈనెల 16వ తేది ప్రభుత్వ ఐటిఐలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటీస్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రవీంద్రరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ అప్రెంటీస్ మేళాలో ఈనెల 16వ తేది ఉదయం 9 గంటలకు పాల్గొనాలని కోరారు. ఈ మేళాలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైయివేటు కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 9030657957 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

ఏపీ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: ఏపీ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ క్యాలెండర్‌ను జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు కేవీ రాఘవులు, కార్యదర్శి విజీ రఘు, సిటీ అధ్యక్షులు భాను, మురుగేషన్ బాలసుబ్రహ్మణ్యం, ప్రసాద్, మహేష్, కే రమేష్ , సుభాన్, ఆనంద్ పాల్గొన్నారు.

ఏపీ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ప్రభుత్వ వైఫల్యం వల్లే విషాదం

- సీఎం రాజీనామా చేయాలి
- మాజీ మంత్రి ఆర్‌కె రోజా

ప్రజాశక్తి- విజయపురం నగరి : ప్రభుత్వ వైఫల్యం వల్లే తిరుపతిలో విషాదో చోటు చేసుకుందని వెంటనే బాధ్యత వహించి ముఖ్యమంత్రి చంద్రబాబు రాజీనామా చేయాలని మాజీ మంత్రి, వైసిపి అధికార ప్రతినిధి ఆర్‌కె రోజా పేర్కొన్నారు. తిరుమల చరిత్రలో ఎన్నడూ లేని ఘోర విషాద ఘటనపై ఆమె స్పందించారు. మాజీ మంత్రి శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ తిరుమల వెంకటేశ్వర స్వామి వైకుంఠ ఏకాదశి దర్శనానికి వచ్చిన ఆరుగురు తొక్కిసలాటలో మరణించడం దురదృష్టకరమన్నారు. ఈ మరణాలకు ముమ్మాటికీ సీఎం చంద్రబాబు, టీటీడీ పాలకమండలిదే బాధ్యత వహించాలన్నారు. ప్రమాదం వల్ల ఈ మరణాలు సంభవించినట్లు ప్రభుత్వం చేతులు దులుపుకోవడం చంద్రబాబు అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. ఇవి ప్రభుత్వం చేసిన హత్యలే అని ఆరోపించారు. ప్రభుత్వం నియమించిన టీటీడీ పాలక మండలి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. వైకుంఠ ఏకాదశి దర్శనాలకు టికెట్లకు వచ్చిన వారు చనిపోయిన సంఘటనలు ఇప్పటి వరకు టీటీడీలో లేదన్నారు. టీటీడీ కార్యాలయాలు టీడీపీ కార్యాలయాలుగా మార్చేసి నీచరాజకీయాలు చేస్తున్నారన్నారు. టీటీడీ భక్తుల సేవను పక్కన పెట్టి...టీడీపీ నేతల సేవలో తరిస్తోందన్నారు. ఉదయం నుండి టోకన్ల కోసం భక్తులు రోడ్ల మీద వేచివుంటే వారికి మంచినీళ్లు కూడా ఇవ్వలేదన్నారు. ఎలాంటి ముందస్తు జాగ్రత్తలూ తీసుకోకుండా రాత్రి ఒక్కసారిగా గేట్లు తీయడంతోనే తొక్కిసలాట చోటుచేసుకుని మరణాలు సంభవిం చాయన్నారు. ముఖ్యమంత్రి అధికారుల నిర్లక్ష్యం అంటూ వారిపైకి తోసేస్తున్నారని 'అలాంటి అసమర్థ అధికారులను ఆయన నియమించిన వారు కాదా?' అని ప్రశ్నించారు. ఇలాంటివి జరుగుతాయని ముందస్తు సమాచారం ఉందంటున్న టీటీడీ ఛైర్మన్ ఎందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేక పోయారన్నారు. వేలమంది భక్తులు వస్తారని తెలిసి అందుకు తగిన ఏర్పాట్లు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. భక్తుల సంఖ్యకు తగిన పోలీసు భద్రత లేదన్నారు. సినిమా ఫంక్షన్లకు భద్రత ఇవ్వడానికి రాజకీయ కక్ష సాధింపులకు ఉప యోగ పడటానికి మాత్రమేనా? పోలీసు వ్యవస్థ..?' అని ప్రశ్నించారు.

మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆర్‌కె రోజా

భూ రీ సర్వేలో ఘర్షణ

- కత్తితో దాడి, ఒకరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి -పుంగనూరు: అనుభవంలో ఉన్న భూమిని ప్రత్యర్థి గ్రూపు సర్వే చేయించి తనది కాదని సర్వేలో తేలడంతో ఆగ్రహానికి గురై కత్తితో దాడి చేసి గాయపరిచిన సంఘటన పుంగనూరు మండలం ఏటవాకలి పంచాయతీ ప్రసన్నయ్య గారిపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. ప్రసన్నయ్య గారిపల్లి గ్రామస్తులు మోపురి సుబ్రహ్మణ్యం, రాజేంద్ర, ఆనంద్, చంద్రశేఖర్ రాజు ఫిర్యాదు మేరకు మండల తహశీల్దారు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రసన్నయ్య గారి పల్లిలో భూ సర్వే నిర్వహించారు. చారాల శ్రీనివాసులు స్వాధీనంలోని సర్వే నెం199-2 గ్రూపులో ఉన్న భూమి రికార్డులు పరిశీలించి భూమి బావి పోరంబోకు అని నిర్థారించి వెళ్లిపోయారు. రెవెన్యూ అధికారులు వెళ్లిన వెంటనే గ్రామంలో ఇరు గ్రూపుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో చారాల శ్రీనివాసులు, శివ, జగదీష్, గంగాధర్‌లు ఫిర్యాదు చేసిన మోపురి సుబ్రహ్మణ్యం, రాజేంద్ర, ఆనంద్, చంద్రశేఖర్ రాజుపై దాడికి పాల్పడడంతో తీవ్ర గాయాలు పాలయ్యారు. సుబ్రహ్మణ్యంను చారాల శ్రీనివాసులు కత్తితో పొట్టపై గాయం చేయడంతో అక్కడికక్కడే పడిపోయాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు, బంధువులు ఆయనను పుంగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచనలు మేరకు కర్ణాటక లోని కోలార్ మెడికల్ కాలేజీకు తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నలుగురిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని సీఐ శ్రీనివాసులు తెలిపారు.

దాడిలో గాయపడిన సుబ్రహ్మణ్యం

17న చేపల చెరువు వేలం

ప్రజాశక్తి -బంగారుపాలెం: ఈ నెల 17వ తేదీ మండలంలోని పాలేరు పంచాయతీలోని చిల్ల మల్ల చెరువులోని చేపలకు వేలం పాట నిర్వహిస్తున్నామని పంచాయతీ కార్యదర్శి ఐషా జిలేఖ, సర్పంచి ప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకి పాలేరు పంచాయతీ కార్యాలయంలో చేపల చెరువు వేలం పాట నిర్వహిస్తామని ఆసక్తిగల వారు 10,500 రూపాయలు ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొన వచ్చని అధిక ధరకు పాట పాడిన వారు నగదు చెల్లించి తగిన రసీదును పొందాలని సూచించారు. ఫిబ్రవరి 2025 నుండి 2026 ఫిబ్రవరి వరకు ఒక సంవత్సరం పాటు చేపలు పట్టుకునేందుకు ప్రభుత్వ అనుమతితో వేల నిర్వహిస్తున్నామని పూర్తి సమాచారం కోసం పంచాయతీ కార్యదర్శి వద్ద వివరాలు తీసుకోవాలన్నారు.

హఠాత్తుగా కూలిన చెట్టు
బైక్‌పై వెళుతున్న వ్యక్తికి గాయం

రోడ్డుపై కూలిన చెట్టు

ప్రజాశక్తి -విజయపురం నగరి : రహదారిపై హఠాత్తుగా చెట్టు కూలడంతో ద్విచక్ర వాహనదారుడు గాయపడిన సంఘటన పట్టణ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. తిరుపతి రోడ్డు యాక్సిస్ బ్యాంక్ సమీపం రోడ్డు పక్కనే ఉన్న చెట్టు ఉదయం అకస్మాత్తుగా కూలి కింద పడింది. అదే సమయంలో అటువైపుగా వస్తున్న బైక్‌పై చెట్టు పడటంతో రమేష్ (62) కాలికి గాయం కావడంతో పాటు ద్విచక్ర వాహనం స్వల్పంగా దెబ్బతింది. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. గాయపడిన వ్యక్తిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి చెట్టును అక్కడి నుంచి తొలగించారు.

భూముల రీ సర్వేపై అవగాహన

ప్రజాశక్తి-చౌడేపల్లి: మండలంలోని లద్దిగం పంచాయతీ పరిధిలో చేపట్టనున్న రీసర్వేపై శుక్రవారం అవగాహన ర్యాలీని రెవెన్యూ అధికారులు నిర్వహించారు. తరతరాలుగా గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలతో పాటు రికార్డుల ఆధునీకరణ వంటివి రీసర్వే ద్వారా చేపడుతారన్నారు. మండలంలో లద్దిగం పంచాయతీని పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్నట్లు ఆయన వివరించారు ఈ కార్యక్రమానికి డిప్యూటీ సర్వే ఇన్‌స్పెక్టర్ పలమనేరు కృష్ణమూర్తి, మండల డిప్యూటీ తహశీల్దారు మాధవి, ఆర్ఐ భారతి, నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షుడు రాజారెడ్డి, మండల సర్వేయర్ గుణశేఖర్, గ్రామ సర్వేయర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-చౌడేపల్లి: టిడిపి మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి, యువ నాయకుడు మాదిరాజు ప్రదీప్ రాజు మండలంలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. కాగతి పంచాయతీ మర్రిమాకులపల్లిలో ముస్లిం సోదరుల సౌకర్యార్థం షాదీ మహల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.

షాదీ మహల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

ఇందుకు రమేష్ రెడ్డి తన సొంత నిధులు లక్ష రూపాయల విరాళం ప్రకటించారు. ముస్లిం సోదరులకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఉపాధి పనుల్లో భాగంగా రైతులు నిర్మించుకున్న గోకులం షెడ్లను వారు ప్రారంభించారు. పంచాయతీ కేంద్రం చారాలలో రైతులు నిర్మించిన గోకులం షెడ్లను వారు ప్రారంభించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాయకులకు ఆయా గ్రామాల ప్రజలు మేళ తాళాలతో స్వాగతం పలికి బాణాసంచాలు పేల్చి తమ అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీలా మాధవి, ఏపిఓ చిన్న రెడ్డమ్మ, పశువైద్యాధికారి పవన్ కుమార్, టిడిపి మండల నాయకులు ఆవుల రామచంద్రయ్య, గిరిరాజు బోయకొండ సుబ్బుబాబు నాయుడు, విజయభాస్కర్ రెడ్డి , పృథ్వీ మంజు పాల్గొన్నారు.

'ఇంటి పట్టాలు కోసం ఉద్యమం'

ప్రజాశక్తి -పుంగనూరు: పట్టణ ప్రాంతాల్లో పేదలకు మూడు సెంట్లు స్థలం, ఇంటి నిర్మాణానికి రూ 5 లక్షల సహాయం అందివ్వకుంటే రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి నుండి మహోద్యమం నిర్వహించ నున్నట్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ టీ జనార్దన్ హెచ్చరించారు. సిపిఐ రాష్ట్రవ్యాప్త ఇంటి పట్టాల ఆందోళనలో భాగంగా శుక్రవారం పుంగనూరు తహశీల్దారు కార్యాలయం వద్ద పట్టణ పేదలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కూటమి నేతలు పేదలకు పక్కా ఇండ్ల నిర్మాణం చేస్తామని, ఉపాధి కల్పనకు పలు కార్యక్రమాలు చేపడతామని ఇచ్చిన హామీలు నేటికీ ఉపక్రమించడం లేదని వెంటనే అమలు చేయాలని లేదంటే ఫిబ్రవరి నుండి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు రత్నమ్మ , పరమేశ్వర్ ,కిషోర్ ,రాజమ్మ ,కవిత, శాంతమ్మ జరీనాబి పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం
సర్పంచ్‌కి కృతజ్ఞతలు

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి : వాటర్ ట్యాంక్ నుండి ఎస్సీ కాలనీ వరకు, నూతన సచివాలయం పరిధిలో ఉన్న బీసీ కాలనీ వరకు నూతనంగా తాగునీటి పైప్ లైన్లు ఏర్పాటు, పంచాయతీ పరిధిలో గంగినాయని పల్లి ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ వరకు పంచాయతీ నిధులతో పైప్ లైన్ నిర్మాణం చేపట్టి తాగునీటి సమస్యతో బాధపడుతున్న ఎస్సీ కాలనీ వాసులకు, బీసీ కాలనీ వాసులకు తాగునీటి సమస్యను సర్పంచ్ పరిష్కరించారు. సర్పంచ్ రేణుక శంకర్ రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వాటర్ చిన్న ఎల్లప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.

పల్లెలో సంక్రాంతి శోభ

ప్రజాశక్తి -విజయపురం : మండలంలోని పల్లెల్లో సంక్రాంతి శోభ మొదలైంది. శుక్రవారం నుండి పాఠశాలలకు సెలవు ప్రకటించడంతో పిల్లలు భోగి మంటలు వేయడానికి కంపలను సమకూర్చే పని ప్రారంభించారు. ఇత్తూరు, మాధవరం, కళియంబాకం పంచాయతీల్లో సర్పంచులు దీప్తి గోపి రాజు, , మమత, శ్రీరాములురెడ్డి, విద్యాభాస్కర్‌రెడ్డిలు వీధుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటులో నిమగ్నమయ్యారు. ఆలయం గుమ్మంలో ముగ్గు వేయడం, గొబ్బెమ్మ పెట్టడంతో పల్లెల్లో సంక్రాంతి కళ వచ్చింది.

రైతులు ఎన్‌పిఎస్ఎస్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలి: జేడీఏ

ప్రజాశక్తి - సదుం: కేంద్ర ప్రభుత్వం జాతీయ నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టం (ఎన్‌పిఎస్‌ఎస్) యాప్‌ను ప్రారంభించిన సందర్భంగా రైతులందరూ తమ ఆండ్రాయిడ్ మొబైల్స్ లో 'ఎన్‌పిఎస్ఎస్ యాప్' ను డౌన్ లోడ్ చేసుకోవాలని చిత్తూరు జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం సదుం మండలంలోని ఎర్రాతి వారి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చెరువు ముందర పల్లి లోని రైతులకు ఎన్‌పిఎస్ఎస్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకునే విధానంపై, యాప్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాప్ ముఖ్య ఉద్దేశం రైతుల పంట పొలాల్లోని చీడ పీడలపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంట పొలాల్లో ని చీడ పీడల ఫోటోలను ఎన్ పి ఎస్ ఎస్ యాప్ లో అప్‌లోడ్ చేస్తే.. తక్షణమే సంబంధిత యాప్‌లో నివారణ చర్యలపై సమాధానాలు వస్తాయని, దీని వల్ల రైతులు చీడ పీడల నివారణ చర్యలు చేపట్టవచ్చునని ఆయన యాప్ ప్రాముఖ్యత గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు ఏడిఏ శివకుమార్, రైతు శిక్షణా కేంద్రం నుండి ఏవో లక్ష్మీ ప్రసన్న, సదుం వ్యవసాయ అధికారిణి మాధవి, ఏఈఓ ఖాదరవల్లి, వి ఏ ఏ మనీషా, వి హెచ్ ఎ ప్రమీల, రైతులు పాల్గొన్నారు

పలమనేరు మండల సమావేశం రసాభాస

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు మండల సమావేశం రసాభాసగా మారింది. జిల్లా, మండల ప్రజా ప్రతినిధులు సమావేశాన్ని బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించాల్సిన పలమనేరు మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో అందుబాటులో లేని కారణంగా మండల పరిపాలన అధికారి వినోద్ ఆధ్వర్యంలో ప్రారంభమైన సమావేశం రసాభాసగా మారింది. సమావేశం నుండి జిల్లా, మండల ప్రజా ప్రతినిధులు బయటకు వచ్చి నేల మీద కూర్చొని ఎంపీడీవో తమకు సరైన సమాచారం ఇవ్వక, తాగునీరు, రోడ్లకు సంబంధించి ప్రభుత్వం మంజూరైన నిధులను కూడా తమకు ఇప్పించ లేదని, , అడిగితే సరైన సమాధానం చెప్పకుండా ఇబ్బంది కలిగిస్తున్నారని, ఇదే విషయమై ఎంపీడీవోపై గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, న్యాయస్థానంలోనూ కేసు వేశామని తెలిపారు.

బహిష్కరించి జిల్లా, మండల ప్రజాప్రతినిధుల నిరసన

సమావేశాన్ని బహిష్కరించి నిరసన తెలుపుతున్న జిల్లా, మండల ప్రజాప్రతినిధులు

అలసత్వం వద్దు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలో అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలులో అలసత్వం వద్దని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, ఉపాధి హామీ, ఉద్యానశాఖ, గృహ నిర్మాణ శాఖ, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆరోగ్య శాఖ, వైద్య, పశు వైద్య, విద్యాశాఖ అధికారులతో సమీక్షించి, పెండింగ్‌లో వున్న భవనాలు, వేసవిలో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రణాళికలు రూపొందించాలని, రెవెన్యూ సదస్సుల్లో అందిన అర్జీల ఆన్‌లైన్ అంశం, ప్రభుత్వ సబ్సిడీ పథకాలు, లబ్ధిదారులకు గుర్తింపు, పెండింగ్ పనులు, చేసిన పనులకు బిల్లులు అందేలా, సకాలంలో రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ తదితర అంశాలను అధికారులకు వివరించారు. అర్హులైన లబ్ధిదారులకు భవిష్యత్తులో ప్రతి పథకం పారదర్శకంగా అందేలా అధికారులు చూడాలని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా ప్రజాప్రతినిధులతో అధికారులు సమన్వయం చేసుకొని మండల అభివృద్ధికి దోహదపడాలని ఆయన కోరారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ రెడ్డప్ప,ఎంపీడీవో బాలాజీ, తహశీల్దారు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధితోనే సమాజాభివృద్ధి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -పెద్దపంజాణి: మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. బసవరాజు కండిగ గ్రామంలో ఏర్పాటు చేసిన గోకులం షెడ్ ను ఆయన ప్రారంభించారు. పెద్ద పంజాని మండలం గోకులం షెడ్ల నిర్మాణంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలవడం పై ఆయన అధికారులను రైతులను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఓ రైతును ఆయన సన్మానించారు. అనంతరం మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద జరిగిన మెగా రుణమేళాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. మహిళలను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా కుటుంబ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎన్నికలలో మహిళలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అంచలంచెలుగా నెరవేరుస్తుందన్నారు. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేసి రాష్ట్ర పురోభివృద్ధిలో ప్రజలందరినీ భాగస్వామ్యంలో చేయాలన్నదే సీఎం ఉద్దేశమని వివరించారు.అనంతరం మండలంలోని 1053 మంది డ్వాక్రా సభ్యులకు 17.94 కోట్ల రూపాయల చెక్కును ఆయన పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలలో సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ రెడ్డప్ప, టిడిపి నాయకులు ఆనంద్, చలపతి, మురహరి రెడ్డి, సుధాకర్ రెడ్డి, రోజా రెడ్డి, నాగిరెడ్డి, శ్రీరాములు, సర్పంచ్ రుద్ర మూర్తి నాయుడు, రామకృష్ణ, భాను ప్రతాప్ రెడ్డి, అమ్మరాజు పల్లి, టిడిపి నాయకులు, శ్రీనివాసరెడ్డి, వెలుగు సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

హోమ్ ట్రయాంగిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి: కమిషనర్

ప్రజాశక్తి -విజయపురం: నగరి హోమ్ ట్రయాంగిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి అన్నారు. 'ఒక కుటుంబం.. ఒక వ్యాపార వేత్త, వాక్ టు వర్క్' కార్యక్రమంలో భాగంగా స్థానిక మెప్మా కార్యాలయంలో పట్టణ బ్యూటీషన్, సెలూన్ మెన్, కార్పెంటర్, ప్లంబర్ టీవీమెకానిక్, గీజర్ మెకానిక్, రిఫ్రిజేటర్ మెకానిక్, టీవీ రిపేరు వాషింగ్ మిషన్ రిపేరు, వాటర్ ప్యూరిఫికేషన్ జీవనోపాధి వారికి , వృత్తిపై ఆసక్తి వున్న వారికి అవగాహనా సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఆన్‌లైన్ ద్వారా సేవలు అందిస్తూ చక్కని ఆదాయాన్ని పొందడానికి అవకాశం వుందని భవిష్యత్తులో సర్వీస్ ఆన్‌లైను ద్వారా ప్రతి కుటుంబం అదనపు ఆదాయం సంపాదించు కోవచ్చన్నారు. వివిధ జీవనోపాధిపై ఆధారపడ్డ వారు మెప్మా సిబ్బంది ద్వారా పేర్లు నమోదు చేసుకుని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వంద మంది ఈ సమావేశానికి హాజరైతే అందులో 80 మందిని సర్వీస్ ప్రొవైడర్స్‌గా రిజిస్టర్ చేశారు. ప్రస్తుతం ఎన్రోల్మెంట్ చేసుకోకపోయినా 17వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ప్రసాద్, హేమశేఖర్, మెప్మా సిబ్బంది స్వరూప, హిమబిందు, లావణ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, పట్టణ సమాఖ్య అధ్యక్షులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నగరి మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి

ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి -విజయపురం, నగరి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో హాజరయ్యారు. కళాశాల ఆవరణలో పొంగళ్లు పెట్టి సంక్రాంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ మకర సంక్రాంతి ప్రత్యేక పర్వదినమని, చారిత్రక ప్రాధాన్యత గల పండుగ అన్నారు. శాస్త్రీయంగా సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయనం రావడమే ఈ పండుగ విశిష్టత అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టరు భాస్కర్‌రాజు, ఐక్యూ కో ఆర్డినేటర్ డాక్టరు ఇందిరా ప్రియదర్శిని, అధ్యాపకులు సుబ్రహ్మణ్యం, పంకజ, రేవతి, చినపాపమ్మ, వేణుగోపాల్, భాస్కర్, మహేశ్వరి, రెడ్డినాయక్ పాల్గొన్నారు.

విజయపురం, నగరి: మండలంలోని పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నుంచి పాఠశాలలకు సెలవు కావడంతో ముందస్తు పాఠశాలలో సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. ముడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు గ్రామ ప్రజాప్రతినిధులు సంప్రదాయ దుస్తులలో హాజరై సంక్రాంతి సంబరాలు నిర్వహించడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ సందర్భంగా భోగి మంటల చుట్టూ విద్యార్థులు, ఉపాధ్యాయులు కోలాటాలు ఆడుతూ నృత్యాలు చేయడం, పాఠశాల ఆవరణలో పొంగళ్లు పెట్టి, చెరకు గెడలతో అలంకరించి సంక్రాంతి లక్ష్మికి ముందస్తు స్వాగతం పలకడం అందరినీ ఆకర్షించింది. ముగ్గుల పోటీలు నిర్వహించగా విద్యార్థినులు తమ ప్రతిభనుచూపారు. రంగవల్లులు పలువురిని ఆకట్టుకున్నాయి. ఇది మన పాఠశాల అన్న తలంపుతో అందరూ కలసి పాల్గొనడం విద్యార్థులను ప్రోత్సహించడం సంక్రాంతికి కొత్త అందాన్ని తెచ్చింది. విద్యార్థులు కేరింతలు కొడుతూ ఆనందంగా గడిపారు. ఉపాధ్యాయులు సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బహుమతులు పొందిన బిసిఎన్ విద్యాసంస్థల విద్యార్థులు

కుప్పం టౌన్ : తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు పెట్టింది పేరు సంక్రాంతి అని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమూర్తి తెలిపారు. శుక్రవారం కళాశాల ఆవరణలో ముందస్తు సంక్రాంతి సంబరాలను కళాశాల తెలుగు విభాగాధిపతి చంద్రబాబు ఆధ్వర్యంలో సంక్రాంతి ముందస్తు సంబరాలను నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కుప్పం టౌన్ : తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి అని శాంతా నాగరాజు విద్యార్థులకు వివరించారు. బిసిఎన్ విద్యాసంస్థలలో భాగమైన కుప్పం పబ్లిక్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా కళాశాల చైర్‌పర్సన్ విచ్చేశారు. ఈ వేడుకలలో భాగంగా పాఠశాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి, విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు, బహుమతు లు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు దమయంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శవ రాజకీయాలు మానుకోవాలి
టిడిపి జిల్లా అధికార ప్రతినిధి అమరనాథ నాయుడు

ప్రజాశక్తి -యాదమరి: మాజీ ముఖ్యమంత్రి, పులివెందల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శవ రాజకీయలు మానుకోవాలని లేకుంటే ప్రజలు ఇంకా ఛీ కొడతారని చిత్తూరు జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి వల్లేరు అమరనాథ నాయుడు హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి సంఘటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.5లక్షలు, పాక్షికంగా గాయపడిన వారికి రూ.2లక్షలు చొప్పున సాయం అందించి ఆదుకున్నారని సంఘటనకు బాధ్యులైన అధికారులను తక్షణమే బదిలీ చేశారన్నారు. ఐదు సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసి దేశంలోనే ధనిక ముఖ్యమంత్రి అని పేరు తెచ్చుకున్న ఆయన 'క్షతగాత్రులకు ఒక్క రూపాయి అయినా సాయం అందించాడా?' అని ప్రశ్నించారు. తొక్కిసలాటలో అస్వస్థతకు గురై ఊపిరి అడక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించడానికి వందల సంఖ్యలో లోనికి వెళ్లి ఫొటోలకు ఫోజు ఇచ్చుకుంటూ సేలైన్ స్టాండ్ తోసేయ బోతే అక్కడ వున్న నర్సులు పట్టుకుంది వాస్తవం కాదా?' అని ప్రశ్నించారు. గతంలో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇదే రుయా ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక 13 మంది చనిపోతే ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి అరెస్టు చేసిన నీకు ఈ ఘటన పై మాట్లాడే అర్హత లేదన్నారు. అన్నమయ్య ప్రాజెక్ట్ దుర్ఘటనలో 45 మంది, కచ్చులూరు బోటు ప్రమాదంలో 55 మంది, ఎల్ జి పొలిమర్స్‌లో విషవాయువు వెలువడి 15 మంది, జంగారెడ్డి గూడెంలో కల్తీ మద్యం తాగి 27 మంది మృతి చెందినా వారి కుటుంబాలకు ఏం చేశావు? వాళ్ల కుటుంబాల పరిస్థితి ఏంటి?' అని ప్రశ్నించారు. ఇకనైనా ఇలాంటి శవ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మొరార్జీ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, రవి పాల్గొన్నారు.

అంటు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - యాదమరి: అంటు వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యాదమరి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ సూచించారు. శుక్రవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కృష్ణంపల్లి కొనసాగుతున్న ఫ్రైడే- కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంటు వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రధానంగా దోమలు వ్యాప్తి చెందడం ద్వారానే మలేరియా, డెంగీ, చికెన్ గున్యా లాంటి జ్వరాలు వ్యాపిస్తాయన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకుంటేనే దోమల వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. . నిరుపయోగంగా ఉన్న రుబ్బురోలు , పాత టైర్లు, కొబ్బరి చిప్పలు లాంటివి నివాస గృహాలకు దూరంగా వేయాలన్నారు. చలి కాలంలో తప్పని సరిగా దోమతెరలు వాడాలని అలా లేని పక్షంలో గృహాల్లో వేపాకు పొగ వేస్తే దోమల వ్యాప్తి నశిస్తుందని సిహెచ్‌ఓ లక్ష్మీ నారాయణ ప్రజలకు వివ రించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఆరోగ్య కార్యకర్త ప్రియ కుమారి, ఆశా కార్యకర్త భువనేశ్వరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఆర్ఎంపి క్లినిక్‌ల తనిఖీ

ప్రజాశక్తి - యాదమరి: యాదమరి మండల కేంద్రంలోని ఆర్ఎంపి క్లినిక్‌లను యాదమరి వైద్యాధికారి సురేఖ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ఆర్ఎంపి క్లినిక్‌ను వైద్యాధికారి డాక్టర్ సురేఖ, సిహెచ్‌ఓ లక్ష్మీ నారాయణ పరిశీలించారు. యాదమరిలో ఇష్టానుసారం చికిత్స చేస్తున్న ఆర్ఎంపి ఆర్ముగం క్లినిక్‌ను వైద్యాధికారి బృందం ఆకస్మికంగా తనిఖీ చేసింది. ఫస్ట్ ఎయిడ్ చికిత్సలు అందించాల్సిన ఆర్ఎంపి చిన్నపిల్లలకు, గర్భిణులకు వైద్యం చేయడమేమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీ పరిధికి మించి ఎవరికి పడితే వారికి సూది మందు ఇవ్వడం, సెలైన్లు ఎక్కించడం లాంటివి చేస్తే సహించేది లేదు..' అని డాక్టర్ సురేఖ, సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. గతంలో ఆర్ముగంను హెచ్చరించామని పద్ధతి మార్చుకోకుంటే జిల్లా అధికారులతో క్లినిక్ తనిఖీ చేయించి అరెస్టు చేయిస్తామని హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఆర్ఎంపి క్లినిక్ లు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని వైద్యం అందిస్తున్నట్లు తమ దృష్టికి ఫిర్యాదులు వస్తే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని, పరిధికి లోబడే వైద్య చికిత్సలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్, విఆర్‌ఓ సురేష్ మహిళా ఆరోగ్యకార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కుప్పం రూరల్ : కుప్పం పట్టణానికి చెందిన టిడిపి మహిళా కార్యకర్తకు నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం పట్టణం కొత్తపేటకు చెందిన ప్రేమ అనే టిడిపి మహిళా కార్యకర్త ప్రమాదవశాత్తు కాలి ఎముక స్వల్పంగా చిట్లినట్టు తెలిపారు. ఈమె నాటు వైద్యం చేయించుకుంటున్న విషయం తనకు తెలిసిందని, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించామన్నారు. ఆర్థిక సాయం అందజేసిన కన్నన్ కు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు.

డ్రైనేజీల పరిశీలన

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: మండలంలోని బుక్కాపట్నం గ్రామ పంచాయతీ నందు డ్రైనేజ్ కాలువలు, క్లోరినేషన్ శుభ్రతను ఎంపీడీవో హరి ప్రసాద్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరుచుకోవాలని గ్రామాల్లో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాల్లో పరిసరాలు శుభ్రపరచుకోవడం వల్ల ప్రజలు ఆరోగ్యవంతంగా జీవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు కిరణ్ కుమార్, డి కుమార్ పాల్గొన్నారు.

టిడిపి నాయకుడికి నివాళి

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : సీనియర్ నాయకులు గోవిందరాజులు మృతదేహానికి టిడిపి కేంద్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రన్ , జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు శుక్రవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ నాయకులు గోవిందరాజులు మృతి పార్టీకి తీరని లోటని ఆయన సేవలను కొనియాడారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వీరి వెంట మండల అధ్యక్షులు జల్లా జ్యోతి రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ పాముల శేషాద్రి కుమార్, మండల జనరల్ సెక్రెటరీ నాగరాజు, వెదురు కుప్పం మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి ఓబీసీ అధ్యక్షులు సిద్దలింగాచారి, ఢిల్లీ బాబు, వాసు పాల్గొన్నారు.

గోకులం షెడ్‌లు ప్రారంభం

ప్రజాశక్తి -సోమల: వల్లిగట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును టిడిపి మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, ఎంపీడీవో నారాయణ శుక్రవారం ప్రారంభించారు .పల్లె పండుగ సందర్భంగా పలు గ్రామీణ ప్రాంతాలలో సిమెంటు రోడ్ల నిర్మాణాలను చేపట్టారు. అందులో భాగంగా వల్లిగట్ల పంచాయతీలో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఎంపీడీవో, ఉపాధి సిబ్బంది పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ దినకర్ బాబు, ప్రజలు పాల్గొన్నారు.

రొంపిచర్ల :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రొంపిచర్ల మండలం గానుగ చింత గ్రామం కల్లవారిపల్లె లో ఉపాధి హామీ ద్వారా పాడి రైతులు నిర్మించుకున్న గోకులం షెడ్లను పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ప్రభుత్వం 2లక్షల30వేల రూపాయలు పాడి రైతులకు గోకులం షెడ్ల నిర్మాణానికి కేటాయించిందన్నారు. ఈ అవకాశం పాడి రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఉయ్యాల రమణ, నాయకులు కృష్ణమ నాయుడు, శేషాద్రి నాయుడు, మధు నాయుడు, అమరనాథరెడ్డి, ముద్దు కృష్ణ పాల్గొన్నారు.

పులిచెర్ల మండలం దేవళంపేట, పాళ్లెం, అయ్యా వాండ్లపల్లె పంచాయతీలలో పాడి రైతులు నూతనంగా నిర్మించిన గోకులం షెడ్లను పుంగనూరు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చల్లా బాబు మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో ఎక్కువమంది ప్రజలు పాడి పశువులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, వారికి గోకులం షెడ్లు ఎంతగానో ఉపయోగపడతాయని, వీటి నిర్మాణానికి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా రెండు లక్షల 30 వేల రూపాయలు ఇస్తోందన్నారు. పాడి రైతుల అభివృద్ధికి తాము ఇంకా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, చల్లా అభిమానులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మున్సిపల్ బడ్జెట్ సమావేశం

ప్రజాశక్తి -పలమనేరు: పలమనేరు మున్సిపల్ బడ్జెట్ సమావేశం గత నెల 21వ తేదీన వాయిదా పడిన విషయం విదితమే. తర్వాత మున్సిపల్ బడ్జెట్ సమావేశం శుక్రవారం ఎలాంటి వాదోపవాదాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ముగిసింది. అనంతరం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ కమిషనర్ ఎన్ వి రమణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ చాముండేశ్వరి ద్వారా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు మున్సిపాల్టీ కౌన్సిల్ ఆమోదించిన తీర్మానం ప్రకారం రూ.మూడు లక్షల వ్యయంతో పట్టణంలోని వివిధ సిమెంటు, తారు రోడ్ల గుంతలకు గతంలో మరమ్మతులు చేశారు. ఇందులో భాగంగా మున్సిపల్ అధికారు లు శుక్రవారం మధ్యాహ్నం ఆర్టీసీ బస్టాండ్ మార్గంలో, అన్న క్యాంటీన్ వద్ద రోడ్లలో గుంతలను పూడ్చి గతుకులకు మున్సిపల్ అధికారులు మరమ్మతు లు చేశారు.

సమావేశానికి హాజరైన గ్రామ సచివాలయాల సిబ్బంది

గ్రామ వార్షిక ప్రణాళికపై సమావేశం

ప్రజాశక్తి -రొంపిచర్ల: రొంపిచర్ల ఎంపిడివో కార్యాలయంలో గ్రామ వార్షిక ప్రణాళిక సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాల అభివృద్ధికి చేయవలసిన కార్యక్రమాలు, హెచ్‌ఎంపివి వైరస్ వ్యాప్తి నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ ఆర్ ఇబ్రహీం ఖాన్, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఈవో సత్యం రెడ్డి, పంచాయతీ సెక్రటరీ, మెడికల్ డాక్టర్, ఎంఈఓ లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

ప్రజాశక్తి-పూతలపట్టు: వైకుంఠ ఏకాదశి వేడుకలను పూతలపట్టు మండలంలోని పలు ఆలయాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని కమ్మగుట్టపల్లె గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ ఆలయంలో మండల టిడిపి నాయకులు గుంటూరు మురళి నాయుడు దంపతులు, విజయం సంస్థల అధినేత తేజ మూర్తి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది వీరికి ప్రత్యేక ఆహ్వానం పలికారు.

విజయపురం, నగరి : మండలంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. పట్టణ పరిధిలో టీటీడీ ఆధీనంలోని కరియమాణిక్యస్వామి ఆలయం భక్తులతో నిండింది. ఉదయం ఐదు గంటల నుంచే భక్తులు క్యూలైన్లో బారులు తీరారు. వైకుంఠ ద్వారం నుంచి వచ్చే శ్రీదేవి, భూదేవి సమేత కరిమాణిక్యసామిని దర్శించుకున్నారు. ఆలయంలో చేపట్టిన పూల అలంకరణలు ఆకట్టుకున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో బారులు తీరడంతో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అసిస్టెంట్ ఈవో రవి, సూపరింటెండెంట్ సోమశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు వెంకటరమణ, గుణశేఖర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. పలువురు భక్తులు ఆలయం వెలుపల అన్నదానం చేశారు. స్వచ్ఛంద సేవాసంస్థలు, స్కౌట్, ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ, మున్సిపల్ శాఖ అధికారులు, ఆలయ సేవా సభ్యులు, పోలీసులు భక్తుల నియంత్రణకు చర్యలు చేపట్టారు. రాజీవ్ నగర్ కొండపై ఉన్న షిర్డీ సాయి దివ్యధామంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహించగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొ న్నారు.

పూతలపట్టు వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

ఆలయంలో వైకుంఠద్వార దర్శనం కల్పించారు. కీళపట్టు వెంకటేశ్వర స్వామి ఆలయం పుష్పశోభితమైంది. ఆలయాన్ని పుష్పాలతో అలంకరించారు. వెంకటేశ్వరస్వామికి దేవేరులకు ప్రత్యేక అలంకరణలు చేయగా వేకువ జామునుంచి భజనలు చేశారు. తెరణిలో వైకుంఠనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. స్వామిని ప్రత్యేకంగా అలంకరించి గరుడవాహన సేవ నిర్వహించారు. టీటీడీ ఆధీనంలోని బుగ్గ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలోని ప్రయాగ మాదవస్వామిని, సత్రవాడలో కరివరదరాజ ఆలయంలోని కరివరదరాజ స్వామిని భక్తులు దర్శించుకున్నారు.

బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం, కడపనత్తం గ్రామంలో అలివేలుమంగమ్మ, పద్మావతమ్మ సమేత నలగుండ్రాయస్వామివారి (ఉద్భవమూర్తి) ఆలయంలో "వైకుంఠ ఏకాదశిని అర్చకులు ఎంఎ రామకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులకు ఆలయ ధర్మకర్త మురళి స్వామి ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి తీర్థప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు.

కార్వేటినగరం: టీటీడీ అనుబంధం శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సురేష్‌కుమార్, షరాబ్ బాబుసురేష్, పలువురు టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా టీటీడీ బోర్డు సభ్యులు రంగశ్రీ దంపతులు వైకుంట ద్వారం ద్వారా వెళ్లి స్వామిని దర్శించుకున్నారు. ఆనంతరం తీర్థ ప్రసాదాలను అందిం చారు. వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించే అన్నదానం కార్యక్రమంలో భాగంగా మాధవరాజు కుటుంబ సభ్యులైన, భాగ్యవతి, కార్తీక్, వనితలు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

సోమల: చింతల వారి పల్లి, బురుజు పల్లి, నెల్లిమంద, కమ్మపల్లి, మిట్టపల్లి, ఆవులపల్లి గ్రామాలలో వెలసిన వైష్ణవ ఆలయాలలో భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. చింతల వారి పల్లి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అన్నదానం చేశారు.

సదుం : కొత్తపల్లి, బూరగమంద, పాలమంద, జోగి వారి పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో శుక్రవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) : PILER

O.E.P.No. 33/2007
O.S. NO. 7/2003

Ravilla Anjappa. **...Decree Holder**

Vs

Banala Surendrachari, S/o Gurava chari, r/at D.No. 15/71 Therumanu thota veedi Punganur, Now residing at C/o Venkatramana achari, D.No. 3-206 Bazar street, Punganur - 517247.

...Judgement Debtor

SALE NOTICE TO JUDGEMENT DEBTOR

Whereas in the above named suit/E.P. the decree holder has applied for the sale of E.P. schedule property, you are hereby informed that take sale notice that the 22nd day of January 2025 has been fixed for settling the terms of proclamation of sale and the matter stands posted to 22.01.2025 for your appearance. if you (Judgement debtor) fails to appear and answer for the suit/ execution petition on 22.01.2025 at 10.30 A.M, the matter will be decided against you exparte in your absence.

//By Order of the Court//

B. YELLA REDDY, M.A. LL.B.
Advocate, PILER.